

# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు

-అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**టీ మీడియా ,ఆగస్టు 25, భద్రాద్రి కొత్తగూడెం**

:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ ఇంటర్ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తనకు ఏదైనా ఒక కార్యాలయంలో అటెండర్ జాబు గాని వాచ్ మెన్ జాబు గాని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కొరకు గృహ జ్యోతి పథకంకి దరఖాస్తు చేసుకోని ఉన్నానని కానీ నా ఇంటికి కరెంట్ బిల్లు వస్తున్నాదని తనకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చంద్రుగొండ ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు..ఇల్లందు మండలం ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ సాదిక్ నా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి రేషన్ కార్డు బెనిఫిట్స్ సరిపోవడం లేదని తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గతంలో నిర్మించినటువంటి పశువుల భవనం శిథిలావస్థలో ఉన్నదని చుట్టుపక్కల గోడలు కూడా పగిలిపోయి ఉన్నాయని పశువుల వైద్యం కొరకు ఇబ్బందిగా ఉన్నదని వారి గ్రామానికి కొత్త పశువుల భవనము మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పశు సంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు..చుంచుపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ తమ పిల్లలు లక్ష్మీదేవి పల్లి మండలం త్రివేణి పాఠశాల నందు ఏడు, ఆరో తరగతి చదివి ప్రస్తుతం వేరే పాఠశాలలో చదువుతున్నారని తమ పిల్లలకు టీసీ ఇవ్వాలని పాఠశాలలో దరఖాస్తు చేసుకోగా నేటి వరకు టిసి ఇవ్వడం లేదని కావున మా పిల్లలకు టిసి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎండార్స్ చేశారు..బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామంలో 37 కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామని ప్రధాన రహదారి నుంచి మా గ్రామానికి వెళ్లడానికి రోడ్డు వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నామని అంతేకాకుండా వారిగ్రామంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండదని చిన్నపిల్లలు చదువుకోడానికి అంగన్వాడి మరియు పాఠశాల లేవని కరెంటు కూడా లేక ఇబ్బందులకు గురవుతున్నామని కావున వారి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం డి సెక్షన్ కి ఎండార్స్ చేశారు..ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 24
సంచిక : 24
పేజీలు : 3
మంగళవారం, ఆగస్టు 26, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టీ మీడియా ,ఆగస్టు 25,ఖమ్మం:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు.బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు.ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం బారాస ధర్నా

**టి మీడియా, ఆగస్టు 25,పినపాక ప్రతినిధి:**

మండలంలోని రైతులకు నెలకొన్న యూరియా కొరతను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ, మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు ఉన్నప్పటికీ, రైతులకు సరిపడా యూరియా అందించలేకపోతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాళీ యూరియా సంచులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. బి ఆర్ ఎస్ హయాంలో లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు ఏర్పడుతుందని

# యశోదలో అరుదైన చికిత్స

-ఎలుకల మందు తీసుకున్న ప్రాణాలు కాపాడారు

**టీ మీడియా, ఆగస్ట్ 25, ఖమ్మం:**

ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసిప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోయశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ %డ% డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ ,




హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్సీ) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే

## డీలర్లకు కమిషన్ వెంటనే చెల్లించాలి

**తహసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన , వినతిపత్రం**

**టీ మీడియా, ఆగస్టు 25, కామేపల్లి :**

గ్రామాల్లో పనిచేస్తున్న రేషన్ డీలర్లకు తక్షణమే కమిషన్ అందజేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బానోత్ నరసింహ నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల తాహసిల్దార్ ఆఫీస్ ముందు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తహసిల్దార్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ గత ఈ 5 నెలల నుండి రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ తక్షణమే చెల్లించాలని రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని





## మొబైల్ చోరీ కేసులో కానిస్టేబుల్ అరెస్టు

**టి మీడియా, ఆగస్టు 25 ఖమ్మం క్రైం :** నిర్వహించేది పోలీస్ విధులు.. చేసేది దొంగతనాలు చివరికి కటకటాల పాలైన ఓ కానిస్టేబుల్ ఉదాంతం ఇది.. హైదరాబాద్ రాచకొండ కమిషనర్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యరవండి రవీందర్ జల్సాలకు అలవాటు పడి సెల్ ఫోన్ లు చోరీలు చేయటం మొదలు పెట్టాడు. ఇతనికి తన బావమరిది మేకల నాగసాయి సహకరిస్తూ తోడుగా నిలిచాడు. ఇద్దరు కలిసి ప్రయాణికులు, ఆదామరచి ఉన్న వ్యక్తులను గమనించి వారి సెల్ఫోన్ అని తస్కరించడం మొదలుపెట్టారు. రవీందర్ గతంలో సికింద్రాబాద్ జిఆర్పి లో పనిచేసినప్పుడు మొదలుపెట్టాడు. అదే క్రమంలో అతని బావమరిది నాగసాయితో కలిసి సోమవారం ఉదయం విజయవాడ వైపు వెళు న్న సింహాద్రి ఎక్స్ ప్రెస్ రైల్వే ఎక్కాడు. అదే రైల్లో హైదరాబాద్ మణికొండకు చెందిన బండి ప్రియాంక అనే మహిళ ప్రయాణిస్తోంది. తన ఐఫోన్ మొబైల్ ను పక్కనపెట్టి ఆదమరచి ఉంది. గమనించిన రవీందర్ దాన్ని తస్కరించాడు. ఆమెకు వారి కదలికలపై అనుమానం వచ్చి డోర్నకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై జె సురేష్ వారిరువురిని అదుపులోకి తీసుకొని ఖమ్మం ప్రభుత్వ రైల్వే సీఐ ఎన్ అంజలి ఎదుట హాజరుపరచగా వారిని ఆమె విచారించగా సెల్ ఫోన్ చోరీ చేసినట్లు అంగీకరించారు. కేసు నమోదు చేసి డోర్నకల్ ఎస్సై సమక్షంలో రిమాండ్ తరలించినట్లు అంజలి తెలిపారు. బాధ్యతాయుతమైన పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రజల భద్రతకు భరోసా కల్పించాల్సిన కానిస్టేబులే ఈ రకమైన ఘాతుకాలకు పాల్పడటంతో ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## రూ.25 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ ఏడీఏ

**టీ మీడియా ,ఆగస్టు 25,కొత్తగూడెం :** యూరియా అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతుండగా మరోవైపు అధికారులు అడ్డదారి తొక్కుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఏడీఏ ఉల్లోజ్ నరసింహారావు రూ. 25వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. యూరియాను ఇన్‌వాయిస్ లేకుండా విక్రయించడంతో పాటు ఎలాంటి న్యాయ సమస్యలు రాకుండా కాపాడేందుకు ఎరువుల దుకాణం యజమాని ఏడీఏను సంప్రదించాడు. ఇందుకుగాను ఏడీఏ రూ. 25వేలు డిమాండ్ చేయడంతో దుకాణం యజమాని ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. సోమవారం



పథకం ప్రకారం ఏడీఏ లంచం తీసుకుంటుండగా మాటువేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుకున్న నగదును సీజ్ చేసి ఏడీఏపై కేసు నమోదు చేసి వరంగ్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు.



## విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరెడ్డి**

**టీ మీడియా ,ఆగస్టు 25, కామేపల్లి:**
కామేపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నా వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి సర్కిల్, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్ఐ సాయికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ తిరుపతిరెడ్డి మరియు ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా %ష్ట్రజూ://జూశీశ్రీఱఎవజూశీత్త్రశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ% లింక్ ద్వారా ఆన్లైన్లో అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలగని ప్రదేశాలలో మాత్రమే మండపాలు నిర్మించాలని, ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగించరాదనితెలిపారు. మండపాల వద్ద తగిన భద్రతా చర్యలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు (ఇసుక, వాటర్ డ్రంలు) ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్లు నాణ్యమైన వైరింగ్తోవిద్యుత్ కనెక్షన్లు నాణ్యమైన వైరింగ్తో ఉండాలని, టార్పాలిన్ కవర్లతో భద్రతగా మండపాలను తయారు చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకూడదని, మద్యం సేవించి మండపాల వద్దకు రాకూడదని సూచించారు. మహిళల పట్ల మర్యాదగా మెలగాలని, వాట్సాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో ఉత్సవ కమిటీల కన్వీనర్లు, మండప నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ప్రాంగణ నియామకాలు

**టి మీడియా, అంతస్తు 25, ఖమ్మం:**
సాఫ్ట్వేర్ రంగాలే కాకుండా పవర్, ఆటోమేషన్ విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో చివరి సంవత్సర ఈ.సి.ఈ.,ఈ.ఈ.ఈ. విభాగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ కోర్ బ్రాంచ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలవైపు చూడకుండా తమ సొంత విభాగాల పై ఆసక్తి చూపించాలని కోరారు. మాతృవిభాగాలపై ఉన్న పట్టు ఇతర విభాగాలపై ఉండదని తెలిపారు. ఎంకోర్ టెక్నాలజీస్ సంస్థలో టెస్టింగ్ ఇంజనీర్ ఉద్యోగాలకు నియామకాలు చెపట్టామని, ఈ.సి.ఈ. విభాగం నుంచి 5గురు ఈ.ఈ.ఈ. విభాగం నుంచి 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 4 నుంచి 5 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని తెలిపారు. గ్రాడుయేట్ ఫ్రెషర్స్ కు ఇప్పుడు ఉన్న డిమాండ్ను అనుసరించి చివరి సంవత్సరం ప్రారంభంలోనే ప్లేస్మెంట్స్ ఆరంభించామని, మరిన్ని ఉద్యోగాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తె లి పా ర ం . ప్యా న ల్ ఇంజనీరింగ్, పవర్ సిస్టమ్ ఎనాలసిస్, పవర్ ఆటోమేషన్ ప్రాజెక్టులు కలిగిన ఎంకోర్ టెక్నాలజీస్ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంస్థ సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్ట్, ఇంటర్న్షిప్ మరియు ఇండస్ట్రీయల్ టూర్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంకోర్ టెక్నాలజీస్ సీనియర్ ఎంబెడెడ్ ఇంజనీర్ సత్యప్రసన్న కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.



## హామీలను అమలు చేయాలి

**-బిజెపి ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి**

**టీ మీడియా, ఆగస్టు 25, కామేపల్లి:**
ప్రభుత్వం సమస్యలు పట్టించుకోకుండా పాలకుల పరిపాలిస్తున్నారని కామేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తహసిల్దార్ సుధాకర్ వారికి మండలంలోని పలు సమస్యలపై లో మండలం లోని ఉన్న పంచాయతీలలో అన్ని గ్రామాలలో పారిశుద్ధం పడకేసిందని గ్రామాల్లో వీధిలైట్ల సరిగా రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యతో పాటు పారిశుద్ధ చెత్త సేకరణ టాక్టర్ తిరగక ఎక్కడ చెత్త అక్కడే నిలవగా ఉందని గ్రామాలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని గ్రామాల్లో ఎక్కడ నీళ్లు అక్కడ నిలవగా ఉండటం వలన నీటిపై దోమలు చేరి అవి కుట్టి సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతున్నారు. కామేపల్లి మండలంలో ముచర్ల నుండి మద్దులపల్లి రోడ్డు నిర్మించాలని తమరు దృష్టి పెట్టవలసిందిగా అదే విధంగా ప్రభుత్వ దృష్టికి ప్రజా సమస్యలు తీసుకెళ్లాలని కామేపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. కామేపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు మండల నాయకులు కృష్ణ రమణయ్య రవీందర్ రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్ జిల్లా నాయకులు బాగా రంగారావు జాలే శ్రీను యాదవ్ వేముల వెంకట్ నారాయణవివాదాల్లో

## అధికారుల పాలనలో సమస్యల తిష్ట

**-హామీలు అమలు చేయాలి... ఐద్వా**

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి ):**
స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక గ్రామాల సమస్యలను పట్టించుకునే వారు కరువైనారని కారేపల్లి మండల ఐద్వా కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కారేపల్లిలో ఐద్వా మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షురాలు సూరబాక ధనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు వాయిదా మీద వాయిదా వేస్తూ ప్రత్యేక అధికారులతో పాలన సాగిస్తుందన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారంకు నిధులు లేవంటూ అధికారులు చేతులు ఎత్తివేశారన్నారు. వర్షాకాలం కావటంతో రహదారులు బురదమయం అవుతున్నాయని, మంచినీరు కలుషితం, వీధిల్కెట్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. పారిశుధ్యం కుంటుపడటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఏడాదికి రూ. 12వేలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, రూ. 500 గ్యాస్ సిలిండర్ విద్యార్థులకు స్కూటీలు బాలింతలకు మెడికల్ కిట్టు, ఇందిరమ్మ ఇల్లు అంటూ ఆశ పెట్టి గద్దెనెక్కిన తర్వారా ఉచిత బస్ తప్ప మిగతా పథకాలు అమలు ఊసు ఎత్తతం లేదన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే మహిళలను చ్కెతన్య పర్చి హామీల అమలు కు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కేసగాని నీలిమ,కరపటి రాంబాయి, బచ్చల బుజ్జమ్మ, పుప్పాల రమాదేవి, ఈసాల కౌసల్య, కొండబోయిన రమ్య, సుగుణ, అరుణ, లక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.







## గురువమ్మ సేవలు మరువలేనివి

**-మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియా**

**టీ మీడియా ఆగస్టు 25,కామేపల్లి:** మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు, కామేపల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సతీమణి గురువమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం తాళ్ల గూడెం గ్రామంలోని వారి నివాస గృహంలో గురువమ్మ దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా , ఇల్లందు మాజీ బానోత్ హరిప్రియ మరియు సిపిఐ మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఏపూరి లతా దేవి, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ,షేక్ సలీం, ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కామేపల్లి, కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు గురువమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువమ్మ మృతి సిపిఐ కి తీరని లోటని, పార్టీకి ఆమె చేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సిపిఐ శ్రేణులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## మండపాలకు అనుమతి తప్పనిసరి

**-శాంతియుతగ జరుపుకోవాలి : -ఎస్ ఐ సూరజ్**

**టీ మీడియా ,ఆగస్టు 25 ,కొణిజర్ల**
:పరిధిలోనే ఎస్సై సూరజ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఉత్సవ కమిటీ లతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్ ఐ సూరజ్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలనీ .గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని. ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి. గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసంవిద్యుత్శాఖఅనుమతితప్పనిసరిగాతీసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు ఉంచరాదన్నారు.





## సోసైటీ ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన డీఏవో

### నానో యూరియాపై రైతులకు అవగాహన

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి సోసైటీ ఎరువుల గోడౌన్ ను జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య సోమవారం తనిఖీ చేశారు. స్టాక్, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలించారు. గోడౌన్‌లో యూరియా, ఇతర ఎరువులను పరిశీలించారు. రైతులకు యూరియా ను ఏ విధంగా సరఫరా చేస్తున్నారో పరిశీలించారు. ఈసందర్బంగా రైతులతో డీఏవో మాట్లాడారు. నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ప్రతిఫలం లభిస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు. నానో టెక్నాలజీ తో నత్రజని వృదాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. యూరియా కు ఎక్కడ కొరతలేదని రైతులు అపోహకు గురికావద్దన్నారు. రైతుల అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. డీఏవో వెంట ఏవో బట్టు అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్, సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ వితరణ

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ కార్మికుడు ఆదెర్ల వెంకటయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ సోమవారం రూ.5వేలు, 50 కేజీల బియ్యంను వితరణ చేశారు. వీటిని మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ చేతుల మీదిగా అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గౌసుద్దీన్ జీపి కార్మికుడిగా ఆదెర్ల వెంకటయ్య చేసిన సేవలను కొనియాడారు. గ్రామపంచాయతీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ గౌసుద్దీన్ ముందుకి వచ్చి ఆర్థిక సాయం చేసి భరోసా కల్పిస్తున్నారు. గౌసుద్దీన్ సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనిగొండ నాగేశ్వరావు, పెద్దలు ఖలీలుల్లాఖాన్, బిక్షపతి, ఫిరోజ్, అబ్దుల్ వాహిద్, ముస్తాక్, దిండి లచ్చయ్య తదితరులు పాల్గన్నారు . సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న గౌసుద్దీన్ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్ లు పంపిణి

**టీ మీడియా, ఆగష్టు 25, ముదిగొండ :** న్యూ లక్ష్మీపురం గ్రామం లో గ్రామ కాంగ్రెస్ కమిటీ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిది చెక్ లు పంపిణిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి అదేననుసారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్గ , పల్లెపొంగు రమేష్‌లిఅందజేశారు.మొరం లక్ష్మి 50,000 రూపాయలు బొడ్డు ఉమా ,38,500 రూపాయలు గుండెల వెంకటరత్నం గోపయ్య 33,000 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్ లను అందిస్తున్న న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కమిటీఈ కార్యక్రమం లో కిసాన్ సేల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం బాబు మహమ్మద్ జాఫర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ అహ్మద్ గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు.



## యశోదలో

విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు .

## డీలర్లకు కమిషన్ వెంటనే చెల్లించాలి

కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి కుమార్ కే రవి మండల నాయకులు బి శంకర్,ఎం మంగీలాల్, రాంబాయి ఎం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారాస ధర్నా

ప్రశ్నించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ,కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, కంచుగట్ల వీరభద్రం,వెన్న అశోక్ కుమార్, గద్దల రామకృష్ణ, చుంచు రామ్మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారేపల్లిలో రేషన్ డీలర్ల నిరసన

### పెండింగ్ కమీషన్ విడుదల చేయాలని డిమాండ్

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి) :**

రేషన్ డీలర్ల సమస్యలపై కారేపల్లి రేషన్ డీలర్లు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమీషన్ రాక పోవటంతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్ల సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దారావత్ భద్రునాయక్, కార్యదర్శి షేక్ మతీన్ లు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు నెల వారి కమీషన్ ప్రతి నెల విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 17,200మంది రేషన్ డీలర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా 2025 ఏప్రిల్ వరకు నెలవారీగా జూన్, జూల్కె, ఆగస్టు మూడు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఏ నెల కమిషన్ ఆ నెలలో జమ చేయకపోవడం వల్ల రేషన్ డీలర్లు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు అందించే కమీషన్ వేరువేరుగా కాకుండా ఒకేసారి కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం మండల ఉపాధ్యక్షులు ఈసం మంగతాయి, డీలర్లు సూర్యకుమార్, వీరభద్రం, నాగేశ్వరరావు, భూక్య భీముడు, గుగులోత్ మంగ్య, మంగీలాల్, బాసు, దళ్‌సింగ్, ఎల్లబోయిన వెంకన్న, జానయ్య, గోపమ్మ, వీరభద్రమ్మ, కుర్సం నాగేశ్వరరావు, ఎట్టి నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలతో ప్రజలకు ఇబ్బంది కల్గించవద్దు

### పోలీసు సూచనలు పాటిస్తూ పండుగ జరపండి

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి) :**



గణేష్ మండపాలతో ట్రాఫిక్‌కు అంతరాయం, ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి సూచించారు. సోమవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మాట్లాడుతూ మండపాలలో, ఊరేగింపులలో అశ్లీల నృత్యాలు నిషేధమన్నారు. రాత్రి 10.30 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టమ్ వినియోగించుకోవాలన్నారు. మండపంలో లైటింగ్ కోసం సరైన విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. రాత్రిపూట మండపం వద్ద తప్పని సరిగా పహారాకు ఉండాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ లేదా నోడల్ ఆఫీసర్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశం కారేపల్లి ఎస్సై లు బైరు గోపి, కోడెత్రాచు, సాయిన్నీ. నవిత తదితరులు ఉన్నారు.

## చర్చ్ కు బోర్ పంపు వితరణ

**టీ మీడియా,ఆగస్టు25, మధిర:**

మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ సి ఎం చర్చి సమాధుల దొడ్డి నందు బోర్ పంపు లేక సంఘస్తులు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన మాటూరు ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, సత్య కళ్యాణి దంపతులు వారి తల్లి కీర్తిశేషులు శ్రీమతి రెంటపల్లి రాజమ్మ జ్ఞాపకార్థం ఆర్ సి ఎం చర్చి సమాధుల దొడ్డి యందు సుమారు 70 వేల రూపాయల విలువైన బోర్ పంపు సోమవారం వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.సి.యం మధిర చర్చి ఫాదర్, సంఘస్తులు రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సమస్యలపై బిజెపి ర్యాలీ

**టి మీడియా, ఆగస్టు 25,పినపాక ప్రతినిధి:**

ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గొందిగూడెం చౌరస్తా నుండి గౌతమి నగర్ కాలనీ గేటు వరకు బిజెపి శ్రేణులు జెం డాలు పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు మణిధర్ కు మండలంలోని పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు 2500రు ఇవ్వాలని, వికలాంగులకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వాలన్నారు.



## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### -ఐ ఎఫ్ టి యు పిలుపు

**టి మీడియా, ఆగస్టు 25,పినపాక ప్రతినిధి:**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 7వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే కార్మికుల సదస్సును జయప్రదం చేయాలనిఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా పిలుపునిచ్చారు.-సోమవారం మణుగూరు లోని బంగ్లాస్ ఏరియా, ఓసి-2 పారిశుద్ధ్యం, పీ వి కాలనీ మురుగునీటి శుద్ధి నీటి కర్మాగారం (ఎస్ టి పి) ఉద్యానవనాలు (పార్క్ లు) కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వివిధ పరిశ్రమల్లో , ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లు అనేక సంవత్సరాలుగా పర్మినెంట్ ఉద్యోగులతోపాటు సమానంగా పని చేస్తున్నా, నేటికీ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, స్కీం కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్ల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సింగరేణి లో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్లకు,ఓబి వర్కర్లకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సింగరేణి లాభాల్లో పదిహేను శాతం వాటాను స్పెషల్ ఇన్సెంటివ్ గా చెల్లించాలనీ. పర్మినెంట్ కార్మికులకు చేసినట్లుగా సీ.ఎం.పి.ఎఫ్ లెక్కలను ఆన్ లైన్ చేయాలని , 2025 మార్చి వరకు పిఎఫ్ లెక్కల చూపాలనీ,అందరికీ మెడికల్ అటెండెన్స్ బుక్ లు ఇవ్వాలని ప్రతినెల జీతపు చిట్టిలు ఇవ్వాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోత్ మంగీలాల్, పెనుగొండ నాగార్జున, సాధన పల్లి రవి, వేముల శేషగిరి, పి నాగమణి, కే రమాదేవి, లక్ష్మి,కొమరమ్మ, కమల, రుక్మిణి, నీలావతి, మమత, పద్మ, రాములమ్మ ,సమ్మక్క నరసమ్మ రాజేశ్వరి లక్ష్మయ్య సతీష్ మోహన్ రావు రవీందర్ రమేష్ సుమన్, కుమారి, కొమరమ్మ, భద్రమ్మ, నాగలక్ష్మి, రమణ, నళిని, రాజేశ్వరి ,సమ్మక్క, మౌనిక, తులసి, రేణుక, కళ్యాణ్ ,వెంకటేశ్వర్లు ,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీలాంటి తండ్రి ఏ కూతురికీ ఉండదు

### వాడ్ని మాత్రం అస్సలు వదలొద్దు నాన్న

**టి మీడియా, అంతస్తు 25, తిరుమలాయపాలెం**



: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యువతి కోళ్లపూడి రమ్య విశాఖలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివాహితుడు నరేష్ ప్రేమ పేరుతో విశాఖ తీసుకెళ్లి దూరం పెట్టడంతో.. మోసపోయానన్న బాధతో ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డకు చెందిన మేడే నరేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన రమ్య కొన్నేళ్ల క్రితం ప్రేమించుకున్నారు. అప్పుడు ఇద్దరూ తమ ఇళ్ల నుంచి వెళ్లిపోయ్యారు.రమ్యకు మైనారిటీ తీరకపోవడంతో వారిద్దరినీ రెండు కుటుంబాల పెద్దలు సర్దిచెప్పి తీసుకొచ్చారు. ఆ తరువాత నరేశ్‌కు తల్లిదండ్రులు నచ్చజెప్పి మరో యువతితో పెళ్లి చేశారు. ఆ తర్వాత రమ్య చదువు మానేసి, హైదరాబాద్‌లోని ఓ మెడికల్ షాపులో పనిచేంది. నరేశ్ కూడా తన భార్యతో హైదరాబాద్లో ఉంటూ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇటీవల రాఖీ పండుగకు రమ్య తన ఇంటికి రాగా నరేష్ కూడా వచ్చాడు. అనంతరం తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా విశాఖపట్నం వెళ్లారు. అక్కడ రమ్యకు నరేశ్ తాళి కట్టాడు .అక్కడే ఓగది అద్దెకు తీసుకుని నివాసం ఉన్నారు. రాఖీ పండుగ రోజు నుంచి తమ కుమారుడు నరేష్ కనిపించడం లేదంటూ నరేశ్ తండ్రి బొందయ్య, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ విషయం తెలుసుకున్న నరేష్.. రమ్యను విశాఖపట్నంలోనే వదిలేసి, రెండు రోజుల కిందట సొంతూరు ఎర్రగడ్డ వచ్చాడు. వైజాగ్‌లో ఉన్న రమ్య నరేష్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చింది.దీంతో తాను మోసపోయానని గ్రహించిన ఆమె, తన తల్లిదండ్రులకు సూసైడ్ నోట్ రాసి.. అద్దె గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రమ్య తండ్రి అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .ఇద్దరిదీ ఒకే గ్రామం కావడం తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.